క్లుప్తంగా

ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. బుధవారం పట్టణంలోని గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారణ స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే నర్సాపూర్ వార్డులోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అర్చకులు రమణాచార్యులు, ఆలయ నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యం తీసుకొచ్చిన మహాకవి శ్రీశ్రీ



శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేశం, పర్శరాములు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రకృతిలోని ప్రతి అంశంపై రచనలు చేసి సామాజిక స్పృహ పెంపొందించిన శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) సాహిత్యం మరువలేనిదని బాల సాహిత్య రచయితలు ఉండ్రాళ్ల రాజేశం, కోణం పర్శరాములు అన్నారు. బుధవారం శ్రీశ్రీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం కలం ద్వారా సమాజ చైతన్యం తీసుకొచ్చిన మహాకవి అన్నారు. బాలల కోసం ఆలోచనాత్మకమైన రచనలు చేసి, చైతన్య బీజాలు నాటాడన్నారు. నేటి రచయితలు కూడా సమాజంలో ప్రతి అంశంపై వినూత్నమైన సాహిత్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు పాల్గొన్నారు.

దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ, ఆర్‌ఐ

నంగునూరు(సిద్దిపేట): దళితుల పట్ల వివక్ష చూపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ అసీఫ్ అన్నారు. బుధవారం మగ్దుంపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ, ఆర్‌ఐ లింగం మాట్లాడుతూ కుల, మత వివక్ష చూపకుండా గ్రామాల్లో అందరు ఐకమత్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సత్తయ్య, మల్లయ్య, సురేందర్‌రెడ్డి, పోచయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

దుబ్బాకటౌన్: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన ఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో బుధవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్‌ఐ గంగరాజు కథనం మేరకు.. ధర్మాజీపేట వార్డుకు చెందిన అనంతుల సత్తవ్వ (75) రెండు నెలల కిందట భర్త మృతి చెందడంతో ఇద్దరు కుమారులతో జీవిస్తుంది. 25న ఇంట్లో బండలు కడుగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సత్తవ్వను కుటుంబ సభ్యులు సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం... పట్టణంలోని పలు ప్రాంతాల్లో తమ సిబ్బందితో కలిసి వారం రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఏడుగురు పట్టుబడ్డారు. వారిని సిద్దిపేట కోర్టులో బుధవారం హాజరుపర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి వారికి రూ.11,500 జరిమానా విధించారు.

పదిలో సర్కారు బడుల సత్తా

- సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- కొన్ని బడుల్లో వందశాత ఉత్తీర్ణత నమోదు



ఉమామహేశ్వరి

తొగుట(దుబ్బాక): పదవ తరగతి ఫలితాల్లో 94.88 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఫలితాల్లో మండలంలోని గుడికందుల ఉన్నత పాఠశాలలో మొత్తం 26 మంది విద్యార్థులకు గాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్లుగా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి ఉమామహేశ్వరి (548), గుడికందుల ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్ల పవన్ కుమార్ (539) మార్కులు సాధించారు.

కోహెడ టాపర్‌గా ప్రదీప్‌కుమార్



ఇ.ప్రదీప్‌కుమార్

కోహెడ(హుస్నాబాద్): పది ఫలితాల్లో కోహెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఈ.ప్రదీప్‌కుమార్ 553 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ పద్మయ్య అభినందించారు.

కొండపాక మండలంలో..

కొండపాక(గజ్వేల్): మండలంలో పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు 97.98% ఉత్తీర్ణతను సాధించాయి. మొత్తం 12 ప్రభుత్వ హైస్కూళ్లకు గాను తిమ్మారెడ్డిపల్లి, కొండపాక బాలుర, మర్పడ్గ, బందారం, అంకిరెడ్డిపల్లి, ఖమ్మంపల్లి, కొండపాక కేజీబీవీ, టీజీఎంఎస్ హైస్కూళ్లు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

హుస్నాబాద్ పట్టణంలో



కేశవేని అఖిల

హుస్నాబాద్: పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌లో 23 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఇందులో 600 మార్కులకు గాను కేశవేని అఖిల 567, ఆదమల్ల కారణి 556, కూరపాటి సంజన 551, మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన చందన 555 మార్కులు సాధించారు.

పదిలో 97.71 శాతం..



శానగండ హర్షిత

బెజ్జంకి(సిద్దిపేట): పదిలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 97.71 ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ మహతి లక్ష్మి తెలిపారు. 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు గాను ఏడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. బెజ్జంకి బాలికల పాఠశాల విద్యార్థిని శానగొండ హర్షిత 548 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. కేజీబీవి పాఠశాలకు చెందిన ఒరుగంటి అక్షయ 544 మార్కులతో రెండవ, బేగంపేట పాఠశాలకు చెందిన సీహెచ్ శ్రావ్య 534 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

నంగునూరు మండలంలో..



పిల్లి శ్రీజ

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పది ఫలితాల్లో 97.82 శాతం ఉత్తీర్ణత సాధించాయి. గట్లమల్యాల మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల , రాజగోపాల్‌పేట, అంక్షాపూర్, మగ్దుంపూర్ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని అధికారులు తెలిపారు. నర్మేట విద్యార్థిని పిల్లి శ్రీజ 564 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. నంగునూరు విద్యార్థి లిఖిత్ రెడ్డి 560, గట్లమల్యాల విద్యార్థిని మేఘన 551 మార్కులు సాధించింది.

కొమురవెల్లి మండలంలో..



మేర్గు తేజశ్విని

కొమురవెల్లి(సిద్దిపేట): పది ఫలితాల్లో మండలంలోని అయినాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మేర్గు తేజశ్విని 561 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలో నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 188 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల విద్యాధికారి రమేశ్ తెలిపారు.

ములుగు టాపర్‌గా గురుకుల విద్యార్థిని

ములుగు(గజ్వేల్): మండలంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని బి.బార్గవి 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, ఎం.అశ్విని 566 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఏడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో 80 శాతం, ములుగు కేజీబీవీలో 86.21 శాతం, సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల 98.74 శాతం త్తీర్ణత సాధించాయి.

పది ఫలితాల్లో బాలికలదే పైచేయి..



ఈ. శర్వాణి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని సంక్షేమ గురుకుల, గిరిజన గురుకులం, జ్యోతిరావ్‌పూలే గురుకులం, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 359 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ మనీల తెలిపారు. మహాత్మ జ్యోతిరావ్‌పూలే బాలికల గురుకుల విద్యార్థిని ఈ.శర్వాణి (573) మార్కులు సాధించింది. గిరిజన ఆశ్రమ బాలికల, మీర్జాపూర్ పాఠశాల విద్యార్థిని నందిని (533), మాలోతు వైష్ణవి (532) మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

మద్దూరు మండలంలో..



వైష్ణవి

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలో 204 మంది ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తం ఉత్తీర్ణత సాధించారు. మద్దూరు మెడల్ స్కూలు విద్యార్థిని జర ఫాతిమాకు 555 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కస్తూర్బా పాఠశాల విద్యార్థి ఎ.కావ్య ద్వితీయ స్థానం, కె.శ్రీవిద్య 541 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. ధూళిమిట్ట మండల ఉన్నత పాఠశాలకు చెందిన జి.వైష్ణవి 566 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం, బైరాన్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన దాసరి దీపిక 550 మార్కులతో ద్వీతీయ స్థానం, దూళిమిట్ట ఉన్నత పాఠశాలకు చెందిన రుషివర్ధన్ 544 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

మిరుదొడ్డి టాపర్‌గా శృతి



నంద్యాల శృతి

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నంద్యాల శృతి 554 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే తెలంగాణ సాంఘిక గురుకుల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కార్తీక్ 540 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్‌గా నిలిచాడు. కాగా మండల పరిధిలో 343 మంది విద్యార్థులకు గానూ 339 మంది ఉత్తీర్ణులు కాగా 99 శాతం నమోదైనట్లు ఎంఈఓ ప్రవీణ్‌బాబు తెలిపారు.

పదిలో 93.86 శాతం ఉత్తీర్ణత

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలో పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు 93.86 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చిన్నకోడూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి హెచ్. ప్రజ్వల్ 563 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్ విద్యార్థిని వి.విష్ణువర్ధిని 544 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

దుబ్బాక మండలంలో..

దుబ్బాక: మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 91.09 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ ప్రభుదాసు తెలిపారు. పట్టణంలోని మైనార్టీ గురుకులానికి చెందిన పుస్కూరి హరీశ్ 573 మార్కులు, లచ్చపేట మోడల్ స్కూల్‌కు చెందిన దీపక్ 562 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

వర్గల్ మండలంలో...



కే.వర్షిణి

వర్గల్(గజ్వేల్): పదోతరగతి ఫలితాల్లో వర్గల్ మండలం 92.85% ఉత్తీర్ణత సాధించింది. వర్గల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకులానికి చెందిన కే.వర్షిణి(569), యూ.నవనీత(568), చౌదరిపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థిని ఆర్ తేజస్విని(561), మైలారం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జువేరా(558), కస్తూర్బా విద్యార్థిని ఏ.అనుశ్రీ(555) మార్కులతో టాపర్లుగా నిలిచి సత్తా చాటారు.

గజ్వేల్‌మండల పరిధిలో..



మల్లిఖార్జునచారి

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు బుధవారం గజ్వేల్ ఎంఈవో కృష్ణ తెలిపారు. కాగా ప్రజ్ఞాపూర్‌లోని జడ్పీ హెచ్ఎస్ విద్యార్థి మల్లిఖార్జున్‌చారి 553 మార్కులు సాధించారు.

51 మంది విద్యార్థులు 500 పైగా..

సిద్దిపేటఅర్బన్: ఎన్సాన్‌పల్లిలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ (టీఎస్ఆర్ఎస్) విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 51 మంది విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఎస్.పూజిత (566), కె.అలేఖ్య (562), కె. సిరిహంసిని (562) మార్కులు సాధించారు.

అక్కన్నపేట–భూంపల్లి మండలంలో..

మిరుదొడ్డి(దుబ్బాక): పది ఫలితాల్లో అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.రేవతి 524 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఎంఈఓ దోమకొండ అంజాగౌడ్ తెలిపారు. అలాగే ఎనగుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.అర్షిత్ 520, పోతారెడ్డిపేట ఉన్నత పాఠశాల విద్యార్థి కె.దీక్షిత్ 516 మార్కులు సాధించినట్లు తెలిపారు.



సిద్దిపేట ఇందిరానగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సంబురాలు..

పది ఫలితాల్లో మెరిసిన మెరీడియన్



విద్యార్థులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని మెరీడియన్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సుశీల్, శ్రీనిషలు 586మార్కులు, అర్జున్, తేజ్ రెడ్డి 584 మార్కులు, జయంత్, వర్షిత 581మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజవేంకటరెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్య సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు



లీకేజీ అవుతున్న చోట గొయ్యి తీస్తున్న సిబ్బంది

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 7వ వార్డు ప్రధాన రహదారి వెంబడి ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న మంచినీటి ట్యాంకుకు భగీరథ నీరు సరఫరా చేసే పైపులైన్ లీకేజీ అవుతుండటంతో బుధవారం మున్సిపల్ సిబ్బంది పైపులైన్ మరమ్మతులు చేశారు. కానీ పనులు పూర్తి కాకపోవడంతో మార్కెట్ యార్డు ట్యాంకు నుంచి నీటి సరఫరా అయ్యే ప్రాంతాలన్నింటికీ గురువారం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. అసలే వేసవి కాలం నీటి సరఫరా జరగకపోతే తాగునీరు ఎలా అని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు ఏమైనా తీసుకుంటారో చూడాలి.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక : మార్కండేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పాడి పంటలు సంమృద్ధిగా పండి ప్రజలు సుంతోషంగా ఉండాలని ప్రార్థించానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,పద్మశాలి కులపెద్దలు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అంబలి, మజ్జిగ పంపిణీ

కొండపాక(గజ్వేల్): వడదెబ్బల నివారణకు అంబలి, మజ్జిగలు ఎంతో దోహదం చేస్తాయని ఆర్య వైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు కాచం నవీన్‌కుమార్ పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం చలి వేంద్రంలో అంబలి, మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. వాసవీ క్లబ్ మండల అధ్యక్షురాలి కుమార్తె రసప్రియ పుట్టిన రోజును పురస్కరించుకొని చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు శ్రీనివాస్, రాజు, శివప్రసాద్,రాజ్‌కుమార్, రఘువీర్,సంతోష్ పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ఏర్పాటు



దుబ్బాకరూరల్: మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు సల్కం మల్లేశం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకే అంబలి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

◆ మహిళలకు చట్టాలపై అవగాహన

హుస్నాబాద్‌రూరల్: మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొచ్చిందని ఏఎస్సై మణెమ్మ అన్నారు. బుధవారం మాలపల్లి గ్రామంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉండటమే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే ప్రజాస్వామిక హక్కులు

హుస్నాబాద్: పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు కల్పించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.వెంకటాద్రి, ఓపీడీఆర్ జిల్లా కార్యదర్శి జయరాములు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, గత కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే అభివృద్ధి నిరోధక విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని ఆరోపించారు. ఉచిత పథకాలు ఏ ఒక్క మౌలిక సమస్యను పరిష్కరించలేక పోతున్నాయని తెలిపారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ

సిద్దిపేట అర్బన్: ప్రజల సహకారంతో గ్రామంలో రామాలయ నిర్మాణం చేపట్టనున్నట్టు ఎన్సాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొల్గం రవీందర్‌గౌడ్ తెలిపారు. ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయం లేకపోవడంతో గత కొన్నేళ్లుగా శ్రీరామనవమిని ఆరుబయట నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మాణానికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యే హరీశ్‌రావుకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సహజం



అధికారులను సన్మానిస్తున్న సుభాష్ చంద్రబోస్

సిద్దిపేటకమాన్ : పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదని సిద్దిపేట ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఎస్‌ఐలు శంకర్, ఇస్మాయిల్, ఏఎస్‌ఐ విజయ్‌కుమార్‌లను స్థానిక సీపీ కార్యాలయంలో జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన సిబ్బంది సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేటరూరల్: సహకార శాఖలో చిరు ఉద్యోగిగా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎదవి విరమణ పొందిన నాగమణి సేవలు అభినందనీయమని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం ఆమెను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యోగ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్న నాగమణి శేషజీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

అభివృద్ధిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేటరూరల్: ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రగతి కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో ఉల్లాస్ నవభారత్ సాక్షరతా కార్యక్రమం, జిల్లా నీటి, పారిశుద్ధ్య మిషన్ విధివిధానాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యను కోల్పోయిన వారికి అవగాహనతో చదవడం, రాయడం, అంకెలను గుర్తించడం, కనీస సామర్థ్యంతో కూడిన లెక్కలు చేసేలా జ్ఞానాన్ని అందించడమే ఉల్లాస్ నవ భారత్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఐదు మండలాలను గుర్తించి, ఈ కార్యక్రమాన్ని బడిబాటతో అనుసంధానంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్ ప్లస్ మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీటి పారిశుద్ధ్యానికి సంబంధించి సమావేశం నిర్వహించాలని, మరుగుదొడ్లు లేని గ్రామాలను గుర్తించి వెంటనే నిర్మించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా మరుగుదొడ్లు నిర్మాణాలు ఉండేలా చూడాలన్నారు. పంట కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను రైతులు కాల్చవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మిషన్ భగీరథ గిరిధర్, జెడ్పీ సీఈఓ రమేశ్, డీఆర్‌డీఓ జయదేవ్‌ఆర్యా, డీపీఓ దేవకిదేవి, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వయోజన విద్యాధికారి రామేశ్వర్, డీఎంహెచ్ఓ, డీఏఓ తదితరులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలి

హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్



హనుమాన్ దీక్షా మాలధారణ చేస్తున్న దుర్గాప్రసాద్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మన సంస్కృతి సంప్రదాయాలను మనమే పరిరక్షించుకోవాలని హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం అక్షయతృతీయ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో అర్ధ మండల హనుమాన్ దీక్షా మాలధారణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు, హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష (అన్నప్రసాదాల) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ, కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ, కార్యనిర్వాహకులు వీరేశం, సహా నిర్వాహకులు, ఆలయ మాజీ చైర్మన్లు డాక్టర్ నవీన్ కుమార్, రమేష్, కాశీనాథ్, కైలాసం, పరమేశ్వర్, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు రాము, సంతోష్, సత్యం గౌడ్, మాధురి, కళ్యాణి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సర్వ సమానత్వమే విశ్వశాంతికి మూలం



కొమురవెల్లి(సిద్దిపేట): బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ఈవో అన్నపూర్ణ



చేర్యాల(సిద్దిపేట): బసవేశ్వరుడికి పూజలు చేస్తున్న రాము తదితరులు

ఘనంగా బసవేశ్వర జయంతి

కొమురవెల్లి(సిద్దిపేట): సర్వ సమానత్వమే విశ్వ శాంతికి మూలమని బసవేశ్వరుడు ఉపదేశించాడని పలువురు పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అన్నపూర్ణ వీరశైవ అర్చకులు, ఆలయ ఉద్యోగులతో కలిసి ఆలయ రాజగోపురం ముందు బసవేశ్వర విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వీరశైవ సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మానవతావాది బసవేశ్వరుడు అన్నారు. అనంతరం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఆలయ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్‌ఐ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానార్చకులు మల్లికార్జున్, స్థానచార్య పి.మల్లయ్య, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

చేర్యాల మండలంలో..

చేర్యాల(సిద్దిపేట): విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి జయంతిని వీరశైవ లింగాయత్ సమాజం మండల అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడి ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మఠం భవానయ్య, డివిజన్ కార్యదర్శి ప్రసాద్, మండల కార్యదర్శి శంకర్, ప్రతినిధులు ఉమాపతి, సోమరాజు, మల్లికార్జున్, సోమయ్య, రాజమౌళి, కిరణ్, సిద్ధమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.